మురుగు కాలువల నిర్మాణం కు శంకుస్థాపన

విశాలాంధ్ర-యస్.రాయవరం :మండలంలో తిమ్మాపురం గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి నిధులు మంజూరు చేయడం తో కాలువలు నిర్మాణం కొరకు ఎంపీపీ కె. వెంకటలక్ష్మి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు .సుమారు 10 లక్షల రూపాయలతో విశ్వబ్రాహ్మణ కాలనీలో నిర్మాణం కొరకు మంత్రి వంగలపూడి అనిత సూచనల మేరకు నిధులు మంజూరు చేసినట్లు ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాకర దేవి, వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, కొరుప్రోలు పిఎసిఎస్ చైర్మన్ గుర్రం రామకృష్ణ ,మండల టిడిపి కార్యదర్శి అల్లు నరసింహమూర్తి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పప్పల శివ, టిడిపి సీనియర్ నాయకులు వంగలపూడి గోవిందు సోమిరెడ్డి రాజు , కట్టా అప్పలకొండ కోన అప్పలరాజు, కె .నాగేశ్వరరావు , అమలకంటి గోవిందు, జనసేన సీనియర్ నాయకులు సేనాపతి బాబురావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

వెంకటరావు కి నేషనల్ లెజెండ్రి అవార్డు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ, పెదనాయుడుపాలెం జోడిగుళ్ళు గ్రామానికి చెందిన శ్రీశ్రీశ్రీ బంగారు తల్లి సేవా సమితి వ్యవస్థాపకులు, సింగంపల్లి వెంకటరావుకీ ఆంధ్రప్రదేశ్ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఎన్ జి ఓ తరపున నేషనల్ లెజెండ్రీ అవార్డు ప్రధానం చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్జీవో తరపున సబ్బవరం మండల అధ్యక్షులుగా తాను అందిస్తున్న సేవలను గుర్తించి తాసుబల్లి ఫౌండేషన్ చైర్మన్ తాసుబల్లి శంకర్ నాయుడు టీం చే నేషనల్ లెజెండ్రీ అవార్డు అందుకోవడం జరిగినదని తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో అవార్డును అందజేసి వెంకటరావును ఘనంగా సన్మానించారు.

కూటమి నాయకులతో కలిసి పనిచేయాలి

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్

విశాలాంధ్ర-నాతవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ శనివారం మండలంలో పర్యటించి, అనంతరం బిజెపి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ కూటమి నాయకులతో కలిసి పనిచేస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని అన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పార్టీని ముందుకు నడిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సబ్బి కుమారస్వామి, రాష్ట్ర నాయకులు గాదె శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, డాక్టర్ సత్యనారాయణ, గవరెడ్డి త్రినాథ్, లాలం వెంకటరమణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

రేపే నాగులాపల్లి సాంబమూర్తి శూలాల మహోత్సవం

పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుందరపు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో నాగులాపల్లి గ్రామంలో సాంబమూర్తి శూలాల మహోత్సవం ఈ నెల 10న మూడవ సోమవారం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవ పోస్టర్ను యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పోలమరశెట్టి నాగు,నాగులపల్లి గ్రామ ఉప సర్పంచ్ గోసాల గోవింద్ రాజులు,మాజీ ఉప సర్పంచ్ మొల్లేటి ఆదినారాయణ,ఆలయ కమిటీ సభ్యులు ఆండ్రా మల్లేష్,జువ్వాల హరిప్రసాద్,కొణతాల రమేష్,మునగపాక టీడీపీ నాయకులు ఆదారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని అంతకాపల్లి పంచాయతీ ఓమ్మివాని పాలెం గ్రామానికి చెందిన లెక్కల పైడికొండ కి మెరుగైన చికిత్స కోసం సీఎం సహాయ నిధి నుంచి రూ.39,786 వేలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించి చెక్కును పెందుర్తి,సుజాతనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదుగా లెక్కల పైడికొండ కుటుంబ సభ్యులకి రూ.39,786 వేలు చెక్కును శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇందల వెంకటరమణ, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కర్రీ కనకరాజు,మిడతాడ మహాలక్ష్మి నాయుడు, రొంగలి దేముడుబాబు, వల్లా రమణ, సబ్బవరపు రమణ, సబ్బవరపు నరసింహమూర్తి, సబ్బవరపు మోహన కృష్ణ నాయుడు, సబ్బవరపు సూర్యనారాయణ, గాంధీ, మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాఖ రిషికొండను అంతర్జాతీయ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంగా మార్చండి

విశాలాంధ్ర-దేవరాపల్లి: విశాఖపట్నం రిషికొండ భవన సముదాయాన్ని అంతర్జాతీయ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంగా మార్చాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 13,542 చదరపు మీటర్ల విస్తీర్ణంలో రూ.451.67 కోట్ల ప్రజా ధనంతో నిర్మితమైన ఈ భవంతిని ఎలా వినియోగించాలి? అంటూ ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని కోరిందని, అందువల్ల రిషి కొండను అంబేద్కర్ అంతర్జాతీయ స్మారక కేంద్రంగా మార్చి విద్య, వైజ్ఞానిక, శాస్త్ర, సాంకేతిక, సాంస్కృతిక రంగాలతో పాటు భారతీయ సంస్కృతి, భారతీయ ప్రాచీన, ఆధునిక చరిత్ర, రాజ్యాంగ ఆవశ్యకత ఇత్యాది అన్ని అంశాలతో కూడిన ప్రపంచ స్థాయి వైజ్ఞానిక కళాఖండంగా రూపొందించాల్సిన అవసరం ఉందని, దీంతో రిషికొండ ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగానూ, విశాఖ నగరానికి వన్నె తెస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ భవంతికి అంబేద్కర్ నామథేయంతో మోక్షం లభిస్తుందని కాటపల్లి స్పష్టం చేశారు. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబును దళిత సంఘాలు కలిసి ఒక నివేదికను ఇవ్వనున్నట్లు అప్పారావు తెలిపారు.

పొదుపు తోనే మహిళల ఆర్థిక పురోగతి

షేర్ మాక్స్ లిమిటెడ్ సీఈఓ కర్రీ జోగినాయుడు



విశాలాంధ్ర-సబ్బవరం: పొదుపు తోనే మహిళల ఆర్థిక పురోగతి పొందవచ్చునని షేర్ మాక్స్ లిమిటెడ్ సీఈఓ కర్రీ జోగినాయుడు అన్నారు. మండలంలోని దేవిపురం లో గల షేర్ మాక్స్ లిమిటెడ్., (షేర్ పరస్పర సహాయ సహకార కో- ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్) లో పని చేస్తున్న వివిధ మండలాలకు చెందిన షుమారు 50 మంది మహిళా నేతలకు వారి 30 వసంతాలుగా అజరామరంగా ఈ కార్యక్రమం నడిపిస్తున్న మాతృ సంస్థ షేర్ మాక్స్ ఆధ్వర్యంలో టిఓటి (ట్రైనింగ్ అఫ్ ట్రైనర్స్) 2 రోజుల శిక్షణ నిర్వహించారు. షేర్ మాక్స్ లిమిటెడ్ సీఈఓ కర్రీ జోగినాయుడు, సబల సరస్వతి రిసోర్స్ పర్సన్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళా సాధికారత, సంస్థను బలోపేతం చేసుకోడానికి ఆచరించాల్సిన పద్ధతులు, ఆరోగ్యవంతమైన ఒక ఆర్థిక సంస్థ గా ఎదగ దానికి వివిధ రంగాలలో ఉన్న అవకాశాలు తెలియ జేశారు. ఇంకా ఇలాంటి ట్రైనింగ్ లు అనేక వేల మందికి అందించాలని అనకాపల్లి ధ్యాన మందిరం నుండి సతీష్, దేవీపురం నుండి ప్రభాకరరావు సొసైటీ ల పురోగతి వరంగా అనేక మెలకువలు అందించారు. ముఖ్యం గా ఇవన్నీ ప్రజా స్వచ్ఛంద సంస్థలు భవిష్యత్ లో మహిళలే వీటిని ముందుకు తీసుకెళ్లాలనిన్నీ, వంశ పారంపర్య యాజమాన్యాల దిశలో మారిపోకూడదని కోరారు.

అధ్వాన్న రహదారులు - నరకానికి ఆనవాళ్లు

ప్రధాన రహదారుల్లో గాతలు, గోతులతో తరచూ పలు ప్రమాదాలు... అధ్వాన్న రహదారుల పరిస్థితిని మరిచిన కూటమి నేతలు

విశాలాంధ్ర-చోడవరం: నియోజకవర్గంలో రోలుగుంట నుండి గంధవరం వరకు, వెంకన్నపాలెం నుండి ఆరిపాక వరకు ప్రధాన రహదారులన్నీ గోతులు మయంగా తయారై తరచూ పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. తరచూ ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రయాణించే రహదారులు నరకానికి ఆనవాళ్లుగా మారాయని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. నియోజకవర్గంలో అధ్వాన్న రోడ్లు, పడిపోయిన, పడిపోతున్న వంతెనలు, కాజ్ వేల అభివృద్ధి అధికార కూటమి పాలకులకు, స్థానిక ఎమ్మెల్యేకు, అధికారులకు పట్టని అంశంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధ్వాన్న రహదారులపై న్యాయవాదులు, ప్రజా సంఘాలు కోర్టుకెక్కినను అధికారులు, కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే కె. ఎస్.ఎన్.ఎస్. రాజుకు చీమకుట్టినట్టు కూడా లేదని ప్రజా సంఘాలు, రహదారి అభివృద్ధి పోరాట సంఘాలు వారుఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో విజయరామ రాజుపేట వద్ద తాచేరు నదిపై వంతెన కూలగా ,... రెండు నిండు ప్రాణాలు బలి తీసుకొన్న అనంతరం నిర్మించిన కాజ్వే నెల రోజులు కూడా పూర్తికాకముందే నాసిరకం పనులు, కాంట్రాక్టర్, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం వెరసి మెంతా తుఫానుకు మరోమారు తెగిపడింది. వడ్డాది నుండి రోలుగుంట వరకు ప్రధాన రహదారిలో ఏర్పడ్డ గోతుల్లో తరచూ లారీలు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు వ్యాన్లు కూరుకుపోతూ, తరచూ ప్రమాదాలకు నిలయంగా తయారయ్యింది. గోవాడ - వెంకన్నపాలెం మధ్యలో మసీదు వద్ద బి ఎన్ రోడ్డులో భారీ గోతులు ఏర్పడిన కారణంగా తరచూవాహన ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. నాలుగేళ్ల క్రితం కూలిపోయిన వడ్డాది నర్సీపట్నం రహదారిలో పెద్దేరు నదిపై ప్రధాన వంతెన, రెండు ఏళ్ల క్రితం తాచేరు నదిపై విజయరామరాజు పేట వద్ద ప్రధాన వంతెన కూలిపోయినను .... ఎన్నికల ముందు కల్ల కబుర్లు చెప్పిన టిడిపి, బిజెపి, జనసేన ... కూటమి నాయకులు ఎన్నికల్లో గెలిచిన తర్వాత అద్వాన్న రహదారుల పరిస్థితులు మరిచిపోయారు. గతంలో ప్రతిపక్షంలో ఉండే కూటమి నాయకులు ప్రధాన రహదారుల దుస్థితిపై దుమ్మెత్తి పోసేవారు. లిఒడ్డు దాటాక .. తెప్ప తగలేసిన చందంగాలి కూటమి ప్రభుత్వం రహదారులు, అభివృద్ధి మరచిపోయిందని గ్రామస్తులు ప్రజా సంఘాలు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు తక్షణమే అద్వాన్న రహదారులు, కూలిన వంతెనలను పునర్నిర్మించకుంటే మరో ప్రజా పోరాటం తప్పదని కూటమి నేతలకు కార్మిక కర్షక నేత రెడ్డిపల్లి అప్పలరాజు, సంఘాలు సవాల్ విసిరారు.

రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా జగన్ రెడ్డి కుట్రలు

మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు

విశాలాంధ్ర-అనకాపల్లి: రాష్ట్రానికి పెట్టుబడుదారులు సమావేశాలు ప్రభుత్వం నిర్వహించినప్పుడు జగన్ రెడ్డి వైసీపీ శ్రేణులకు ఆందోళన చెయ్యమని రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా సైకో జగన్ రెడ్డికి ఆలోచన చేస్తున్నట్లుగా ఉందని మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. ఈనెల 14 ,15 తేదీల్లో సమ్మెట నిర్వహించడానికి అనేక దేశాల నుండి పెట్టుబడిదారులు రావడానికి సిద్ధమవుతున్న సమయంలో ఈ నెల 12వ తేదీన ఫీజు రీయింబర్స్మెంట్ పై వైసిపి విద్యార్థి విభాగానికి పిలుపునివ్వడం పెట్టుబడిదారులను బెదిరించడానికి నాగ జగదీష్ జగన్ రెడ్డి పై మండిపడ్డారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ 3000 కోట్లు బకాయిలు పద్దారని, బీటెక్ ఎంటెక్ చదువుకునే విద్యార్థులు పై చదువులకు వెళ్లలేని పరిస్థితి కల్పించారని, ఐదు సంవత్సరాలు కాలంలో 44 లక్షల ఉద్యోగాలు %శ్రీ%కల్పించానని, ఉత్తర కుమార్ ప్రగల్బాలు పలికారని తాను ప్రకటించిన జాబ్ క్యాలెండర్ లో 11406 పోస్టులకు ప్రకటన చేసి ఒక్క పోస్టును కూడా భర్తీ చేయలేని దద్దమ్మ తాను నమ్ముకున్న అబద్ధాలనే ప్రచారం చేస్తున్నారని, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దేశ దేశాలు తిరిగి పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహించి రాష్ట్రంలో పెట్టుబడులు సాధించి 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై సంధి పేలాపల చేస్తున్నారని, వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం కేసులో దోపిడీ చేసిన, నకిలీ మద్యం కేసులో సూత్రధారి పాత్రధారి జోగు రమేష్ ను సహజ వనరులను దోచుకున్న వారిని భూములు దోచుకున్న వారిని దొంగలను వెనకేసుకొస్తున్న జగన్ రెడ్డికి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో మరోసారి బుద్ధి చెప్పాలని ప్రజలకు నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ, ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు ,సాలాపు నాయుడు, విళ్ళా తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంతిమ సంస్కారానికి కూడా నీళ్లు కరువేనా?

ఉప్పరగూడెం శ్మశాన వాటికలో తాగునీటి బోరు దుస్థితి

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలంలోని పెదపూడి అగ్రహారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఉప్పరగూడెం గ్రామంపై అధికారులు నిర్లక్ష్యానికి గ్రామంలో ఉన్న స్మశాన వాటికలోని త్రాగునీటి బోరు దుస్థితి చూస్తే అధికారుల పనితనం ఇట్టే అర్థం అయిపోతుంది. బోరు చుట్టు పిచ్చి తుప్పలు పెరిగి ప్లాట్ఫారం పూర్తిగా శిథిలమై అసలు అక్కడ బోర్ ఉందా అనే విధంగా అక్కడ పరిస్థితిచూస్తే బోర్లు మెయింటినెన్స్ పనులు చేపడుతున్న సంబంధించిన అధికారులు నిర్లక్ష్య వైఖరి స్పష్టం అవుతుంది. ఈ త్రాగునీటి బోరు పెదపూడి వంగిడి వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉండటం వలన గతంలో చాలా ఉపయోగకరంగా ఉండేదని కానీ నేడు బోరు పూర్తిగా శిథిలమై పనికిరాని స్థితిలోకి ఉండడం వలన త్రాగునీటి కొరకు ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు ఈ సమస్యపై చెప్పిన పట్టించుకోకపోవడం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇకనైనా శ్మశాన వాటికలో ఉన్న త్రాగునీటి బోరును మరమ్మత్తులు చేయించి వాడుక లోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నేడు ఏటికొప్పాక శ్రీ బండిమాంబ జాతర

విశాలాంధ్ర-యలమంచిలి: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఏటికొప్పాక శ్రీ బండి మాంబ జాతర ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు స్థానిక ఉత్సవ కమిటీ చైర్మన్ రాజు తెలిపారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో వచ్చే మూడవ ఆదివారం రోజున అమ్మవారి జాతర నిర్వహించడం జరుగుతుందని, మొదటిఆదివారం నుండి అమ్మవారి ఉత్సవం ప్రారంభం అవుతుందన్నారు. అమ్మవారిని తెల్లవారుజాము నుండి వివిధ ప్రాంతాలునుండి వచ్చే భక్తులు దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేసారు. గ్రామం అంతా విద్యుత్ దీపాలుతో అలకరించారు. జాతరలో భాగంగా అమ్మవారి సారె ఊరేగింపు తోపాటు ప్రతిరోజూ ఘటాలుఊరేగింపు నిర్వహిస్తారు. జాతరలోభాగంగాఅమ్మవారి ఊరేగింపు నేలవేషాలుతో నిర్వహించటంతోపాటు సాయంత్రం ఆలయం వద్ద భారీ ఎత్తున బాణా సంచా వెలిగిస్తారు. గ్రామంలో పలుకూడలలు వద్ద సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. అమ్మవారికి మొక్కులు సమర్పించేందుకుగాను గతంలో ఇక్కడ పనిచేసిన ఉద్యోగులు తోపాటు గ్రామాంతరం వెళ్ళినవారంతా అమ్మ వారిని దర్శించుకునేందుకు రావటంవిశేషం. జాతర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణతోపాటు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యలమంచిలి పోలీసులు బందో బస్తు ఏర్పాట్లు చేసారు.

"మా ఊరి వెంకన్న" సినిమా సూపర్ హిట్ కావాలి

చిత్ర పోస్టర్ ఆవిష్కరించిన మళ్ల సురేంద్ర,బొడ్డేడ ప్రసాద్,కర్రి సాయికృష్ణ

విశాలాంధ్ర-మునగపాక: యజ్ఞశ్రీ పిక్చర్స్ నిర్మాణ సారథ్యంలో మునగపాక గ్రామానికి చెందిన కోరుకొండ గోపీకృష్ణ దర్శకత్వంలో, కోటేశ్వరరావు శర్మ నిర్మాణంలో చిత్రీకరించిన "మా ఊరి వెంకన్న" సినిమా అన్నివర్గాల ప్రేక్షకుల మన్ననలు పొంది మంచి సూపర్ హిట్ కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర,వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ కోరారు. ఈ నెల 14వ తేదీన మాఊరి వెంకన్న విడుదల కానున్న నేపథ్యంలో శనివారం మునగపాకలో నూతనంగా నిర్మిస్తున్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రీ రిలీజ్ కార్యక్రమంలో ముందుగా సినిమా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సినిమాను తీసి రిలీజ్ చేయడం అంతా సులువు కాదన్నారు. పెద్ద నిర్మాతలు సైతం భారీ బడ్జెట్తో నిర్మించిన చిత్రాలెన్నో రిలీజుకు నోచుకోని పరిస్థితులు ఉన్నాయని గుర్తుచేశారు. మన ప్రాంతా నికి చెందిన ఒక దర్శకుడు,ఒక నిర్మాత ఈ సినిమాను నిర్మించి స్థానిక కళాకారులకు అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఈ సినిమా విజయవంతంగా ప్రదర్శింపబడి దర్శక,నిర్మాతలకు,కళాకారులకు మంచి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరిలో ఆధ్యాత్మిక భావాలు ఉండాలని అన్నారు. ఆ భావనతోనే ఈ నెల 16వ తేదీన ఉదయం అనకాపల్లిలో మార్నింగ్ షోకు తన సొంత నిధులతో 100 మందికి "మా ఊరి వెంకన్న" సినిమాను చూపించనున్నానని తెలిపారు. అనంతరం దర్శక నిర్మాతలను కర్రి సాయికృష్ణ,పెంటకోట విజయ్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పెంటకోట సోము సత్యనారాయణ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్,ఎంపీటీసీలు సూరిశెట్టి రాము,బోడకుర్తి గణేష్,గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు,టీడీపీ సీనియర్ నాయకులు దాడి ముసిలినాయుడు,కాళ్ల జగ్గారావు,మాజీ ఎంపీటీసీ సూరిశెట్టి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ లోని సాయి నగర్ కాలనీలో శుక్రవారం రాత్రి ఓ మహిళ ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది.పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సాయి నగర్ కాలనికి చెందిన పితాన స్వాతి (29) సంవత్సరాలు భర్త చిరంజీవి తో తరచూ గొడవలు పడుతూ ఉండేదని బంధువులు తెలిపారు. అయితే స్వాతి మ్యారేజ్, మేచ్యూర్ ఫంక్షన్ లకు బ్యూటిషన్ గా మేకప్ లు వేస్తూ ఉండేది. అలాగే భర్త మధురవాడలో ఓ గ్యాస్ ఏజెన్సీ లో పనిచేస్తున్నాడు.అయితే వీరిద్దరికీ గొడవలు పడడంతో గత కొన్నాళ్ళుగా వేర్వేరుగా ఉన్నట్లు బెందువులు తెలిపారు. అయితే శుక్రవారం భర్త చిరంజీవి, మృతురాలు స్వాతి ఇద్దరు వేర్వేరు గా రెండు గదుల్లో పడుకున్నారు. శనివారం ఉదయం భర్త తలుపు కొట్టి చేసారు, ఎంతకీ భార్య తలుపు తీయకపోవడంతో కిటికీ లో నుండి చూసి తలుపు విరగగొట్టి చేసే సరికి స్వాతి ఉరి వేసుకుని మృతి చెంది ఉండడంతో పోలీసులుకు సమాచారం ఇచ్చినట్లు బంధువులు తెలిపారు. దీంతో సంఘటన స్థలానికి స్థానిక సి. ఐ, జి. రామచంద్రరావు సిబ్బందితో చేరుకొని విచారణ చేసారు. మృతదేహన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు.మృతురాలు కు ఇద్దరు పిల్లలు, పెద్ద కుమారుడు వెంకట కార్తీక్ (13) సంవత్సరాలు ఏడో తరగతి చదువుతున్నాడు. రెండో కుమారుడు మోక్షిత్ (7) సంవత్సరాలు యూకేజీ చదువుతున్నాడు. మృతురాలు తల్లి యర్ర వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జి రామచంద్రరావు తెలిపారు.

మాడుగుల డిగ్రీ కళాశాలలో వందేమాతర గేయం 150 ఏళ్ల వేడుకలు

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతర గేయానికి 150 ఏళ్లు గడిచిన సందర్భంగా కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సివిఎస్ఎస్.శాస్త్రి స్వాతంత్ర్య సముపార్జనలో వందేమాతర గేయం యొక్క పాత్రను విద్యార్థులకు విశదీకరించారు. కళాశాల చరిత్ర ఉపన్యాసకులు ఎం.రాంకుమార్ వందేమాతర గేయం స్వాతంత్ర్య పోరాట యోధులకు ఒక స్ఫూర్తినిచ్చిందని స్వాతంత్ర్యానంతరం జాతీయ గేయంగా ప్రకటించబడిందని తెలిపారు. కళాశాల విద్యార్థులు అధ్యాపకులు వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉపన్యాసకులు బి రాజు, బి నారాయణ, డాక్టర్ వి అప్పలనాయుడు, కేపీ నాగేశ్వరరావు, బోధనేతర సిబ్బంది సులేమాన్ శ్రీనివాసు విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మత్స్యకారులపై కేసులు పెట్టడం దారుణం

మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపిల్లి

విశాలాంధ్ర-పాయకరావుపేట: నక్కపల్లి మండలం, రాజయ్యపేట గ్రామంలో బల్క్ డ్రగ్ పార్క్ కు వ్యతిరేకంగా శాంతియుతంగా ధర్నా చేస్తున్న మత్స్యకారులపై కేసులు పెట్టి, భయభ్రాంతులకు గురి చేసి ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు ఆరోపించారు. ఒక పక్క మత్స్యకారులకి అన్యాయం చేయమని చెప్పి, మత్స్యకారులకు మోసం చేస్తుందని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా, అధికారంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడుతూ ద్వంద వైఖరి చూపుతున్నారని విమర్శించారు. శాంతియుత ఉద్యమం చేస్తున్న మత్స్యకారులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ముఖ్య సలహాదారులు షరీఫ్ ను కలిసిన జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు బాబర్

విశాలాంధ్ర-కశింకోట: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య సలహాదారులు మాజీ శాసనమండలి చైర్మన్ ఎంఏ షరీఫ్ ను అనకాపల్లి జిల్లా మైనార్టీ సెల్ లో అధ్యక్షుడు ఎస్ కే రెహమాన్ (బాబర్) శనివారం కలిశారు. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం రాజం గ్రామంలో మసీదు ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయనను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సాలువాతో సత్కరించారు. రాష్ట్రంలో ముస్లింలకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇస్తోందన్నారు. ముస్లిం సోదరుల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు ప్రభుత్వం తీసుకు వస్తోందని వాటిని ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని అన్నారు. అనంతరం ముస్లిం సమాజ్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్, షేక్ ఇస్మాయిల్, షేక్ అన్సార్ వలి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఒక విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని కొరుప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఒక విద్యార్థి విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో 9వ తరగతి చదువుతున్న పి వైష్ణవి కబడ్డీ పోటీలకు ఎంపిక అవ్వగా రాష్ట్రస్థాయి టైక్వాండో 48 కేజీల విభాగంలో 10వ తరగతి చదువుతున్న వై. ఆకాష్ కుమార్ పల్నాడు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మూడోస్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయులు కప్పల ప్రసాద్ ,వ్యాయామ ఉపాధ్యాయుడు అమ్మోరియ్య తెలిపారు. ఈ ఎంపిక పట్ల ఉపాధ్యాయులు నానాజీ అప్పలరాజు ,రమేష్ ,విద్యా కమిటీ చైర్మన్ బత్తిన సత్యనారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులతో పాటు తోటి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



విశాలాంధ్ర-పాయకరావుపేట: జాతీయ రహదారిపై మండలంలోని నామవరం గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు. మండలంలోని నామవరం గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్(33) మోటార్ సైకిల్ పై పాయకరావుపేట వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా నామవరం గ్రామం వద్ద ఉన్న పెట్రోల్ బంక్ లో నుండి లారీ జాతీయ రహదారి పైకి వస్తుండగా మోటార్ సైకిల్ వెళ్లి లారీని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో హుస్సేన్ తీవ్ర గాయాలు పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించి, కేసు నమోదు చేసి, లారీ డ్రైవర్ ని అరెస్ట్ చేసి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు.

టెన్త్ పరీక్ష కేంద్రాల పరిశీలన



విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని పదోతరగతి పరీక్ష కేంద్రాలను అసిస్టెంట్ కమీషనర్ (ప్రభుత్వ ఎగ్జామ్స్) ఏ.శ్రీధర్ రెడ్డి, ఎంఈఓ -1 లక్ష్మణ రావు, ఎంఈఓ-2 ఎం.జె. రవీంద్రబాబుశనివారం పరిశీలించారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయ రామరాజు ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమీషనర్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో డెస్కులు, విద్యుత్, నీటి సౌకర్యం, ఫ్యాన్లు, తాగునీరు, వసతి తదితర అంశాలపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మురుగు కాలువల నిర్మాణం కు శంకుస్థాపన

విశాలాంధ్ర-యస్.రాయవరం :మండలంలో తిమ్మాపురం గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి నిధులు మంజూరు చేయడం తో కాలువలు నిర్మాణం కొరకు ఎంపీపీ కె. వెంకటలక్ష్మి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు .సుమారు 10 లక్షల రూపాయలతో విశ్వబ్రాహ్మణ కాలనీలో నిర్మాణం కొరకు మంత్రి వంగలపూడి అనిత సూచనల మేరకు నిధులు మంజూరు చేసినట్లు ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాకర దేవి, వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, కొరుప్రోలు పిఎసిఎస్ చైర్మన్ గుర్రం రామకృష్ణ ,మండల టిడిపి కార్యదర్శి అల్లు నరసింహమూర్తి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పప్పల శివ, టిడిపి సీనియర్ నాయకులు వంగలపూడి గోవిందు సోమిరెడ్డి రాజు , కట్టా అప్పలకొండ కోన అప్పలరాజు, కె .నాగేశ్వరరావు , అమలకంటి గోవిందు, జనసేన సీనియర్ నాయకులు సేనాపతి బాబురావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

వెంకటరావు కి నేషనల్ లెజెండ్రి అవార్డు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ, పెదనాయుడుపాలెం జోడిగుళ్ళు గ్రామానికి చెందిన శ్రీశ్రీశ్రీ బంగారు తల్లి సేవా సమితి వ్యవస్థాపకులు, సింగంపల్లి వెంకటరావుకీ ఆంధ్రప్రదేశ్ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఎన్ జి ఓ తరఫున నేషనల్ లెజెండ్రీ అవార్డు ప్రధానం చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్జీవో తరఫున సబ్బవరం మండల అధ్యక్షులుగా తాను అందిస్తున్న సేవలను గుర్తించి తాసుబల్లి ఫౌండేషన్ చైర్మన్ తాసుబల్లి శంకర్ నాయుడు టీం చే నేషనల్ లెజెండ్రీ అవార్డు అందుకోవడం జరిగినదని తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో అవార్డును అందజేసి వెంకటరావును ఘనంగా సన్మానించారు.

కూటమి నాయకులతో కలిసి పనిచేయాలి

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్

విశాలాంధ్ర-నాతవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ శనివారం మండలంలో పర్యటించి, అనంతరం బిజెపి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ కూటమి నాయకులతో కలిసి పనిచేస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని అన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పార్టీని ముందుకు నడిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సబ్బి కుమారస్వామి, రాష్ట్ర నాయకులు గాదె శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, డాక్టర్ సత్యనారాయణ, గవరెడ్డి త్రినాథ్, లాలం వెంకటరమణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

రేపే నాగులాపల్లి సాంబమూర్తి శూలాల మహోత్సవం

పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుందరపు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో నాగులాపల్లి గ్రామంలో సాంబమూర్తి శూలాల మహోత్సవం ఈ నెల 10న మూడవ సోమవారం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.ఉత్సవ పోస్టర్ను యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పోలమరశెట్టి నాగు,నాగులపల్లి గ్రామ ఉప సర్పంచ్ గోసాల గోవింద్ రాజులు,మాజీ ఉప సర్పంచ్ మొల్లేటి ఆదినారాయణ,ఆలయ కమిటీ సభ్యులు ఆంద్రా మల్లేష్,జువ్వాల హరిప్రసాద్,కొణతాల రమేష్,మునగపాక టీడీపీ నాయకులు ఆదారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని అంతకాపల్లి పంచాయతీ ఓమ్మివాని పాలెం గ్రామానికి చెందిన లెక్కల పైడికొండ కి మెరుగైన చికిత్స కోసం సీఎం సహాయ నిధి నుంచి రూ.39,786 వేలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించి చెక్కును పెందుర్తి,సుజాతనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదుగా లెక్కల పైడికొండ కుటుంబ సభ్యులకి రూ.39,786 వేలు చెక్కును శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇందల వెంకటరమణ, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కర్రీ కనకరాజు,మిడతాడ మహాలక్ష్మి నాయుడు, రొంగలి దేముడుబాబు, వల్లా రమణ, సబ్బవరపు రమణ, సబ్బవరపు నరసింహమూర్తి, సబ్బవరపు మోహన కృష్ణ నాయుడు, సబ్బవరపు సూర్యనారాయణ, గాంధీ, మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాఖ రిషికొండను

అంతర్జాతీయ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంగా మార్చండి

విశాలాంధ్ర-దేవరాపల్లి: విశాఖపట్నం రిషికొండ భవన సముదాయాన్ని అంతర్జాతీయ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంగా మార్చాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 13,542 చదరపు మీటర్ల విస్తీర్ణంలో రూ.451.67 కోట్ల ప్రజా ధనంతో నిర్మితమైన ఈ భవంతిని ఎలా వినియోగించాలి? అంటూ ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని కోరిందని, అందువల్ల రిషి కొండను అంబేద్కర్ అంతర్జాతీయ స్మారక కేంద్రంగా మార్చి విద్య, వైజ్ఞానిక, శాస్త్ర, సాంకేతిక, సాంస్కృతిక రంగాలతో పాటు భారతీయ సంస్కృతి, భారతీయ ప్రాచీన, ఆధునిక చరిత్ర, రాజ్యాంగ ఆవశ్యకత ఇత్యాది అన్ని అంశాలతో కూడిన ప్రపంచ స్థాయి వైజ్ఞానిక కళాఖండంగా రూపొందించాల్సిన అవసరం ఉందని, దీంతో రిషికొండ ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగానూ, విశాఖ నగరానికి వన్నె తెస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ భవంతికి అంబేద్కర్ నామధేయంతో మోక్షం లభిస్తుందని కాటపల్లి స్పష్టం చేశారు. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబును దళిత సంఘాలు కలిసి ఒక నివేదికను ఇవ్వనున్నట్లు అప్పారావు తెలిపారు.

పొదుపు తోనే మహిళల ఆర్థిక పురోగతి

షేర్ మాక్స్ లిమిటెడ్ సీఈఓ కర్రీ జోగినాయుడు

విశాలాంధ్ర-సబ్బవరం: పొదుపు తోనే మహిళల ఆర్థిక పురోగతి పొందవచ్చునని షేర్ మాక్స్ లిమిటెడ్ సీఈఓ కర్రీ జోగినాయుడు అన్నారు. మండలంలోని దేవిపురం లో గల షేర్ మాక్స్ లిమిటెడ్., (షేర్ పరస్పర సహాయ సహకార కో- ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్) లో పని చేస్తున్న వివిధ మండలాలకు చెందిన షుమారు 50 మంది మహిళా నేతలకు వారి 30 వసంతాలుగా అజరామరంగా ఈ కార్యక్రమం నడిపిస్తున్న మాతృ సంస్థ షేర్ మాక్స్ ఆధ్వర్యంలో టిఓటి (ట్రెనింగ్ అఫ్ ట్రైనర్స్) 2 రోజుల శిక్షణ నిర్వహించారు. షేర్ మాక్స్ లిమిటెడ్ సీఈఓ కర్రీ జోగినాయుడు, సబల సరస్వతి రిసోర్స్ పర్సన్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళా సాధికారత, సంస్థను బలోపేతం చేసుకోడానికి ఆచరించాల్సిన పద్ధతులు, ఆరోగ్యవంతమైన ఒక ఆర్థిక సంస్థ గా ఎదగ దానికి వివిధ రంగాలలో ఉన్న అవకాశాలు తెలియ జేశారు. ఇంకా ఇలాంటి ట్రెనింగ్ లు అనేక వేల మందికి అందించాలని అనకాపల్లి ధ్యాన మందిరం నుండి సతీష్, దేవీపురం నుండి ప్రభాకరరావు సొసైటీ ల పురోగతి పరంగా అనేక మెలకువలు అందించారు. ముఖ్యం గా ఇవన్నీ ప్రజా స్వచ్ఛంద సంస్థలు భవిష్యత్‌లో మహిళలే వీటిని ముందుకు తీసుకెళ్లాలనిన్నీ, వంశ పారంపర్య యాజమాన్యాల దిశలో మారిపోకూడదని కోరారు.

అధ్వాన్న రహదారులు - నరకానికి ఆనవాళ్లు

ప్రధాన రహదారుల్లో గాతలు, గోతులతో తరచూ పలు ప్రమాదాలు...
అధ్వాన్న రహదారుల పరిస్థితిని మరిచిన కూటమి నేతలు

విశాలాంధ్ర-చోడవరం: నియోజకవర్గంలో రోలుగుంట నుండి గంధవరం వరకు, వెంకన్నపాలెం నుండి ఆరిపాక వరకు ప్రధాన రహదారులన్నీ గోతులు మయంగా తయారై తరచూ పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. తరచూ ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రయాణించే రహదారులు నరకానికి ఆనవాళ్లుగా మారాయని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. నియోజకవర్గంలో అధ్వాన్న రోడ్లు, పడిపోయిన, పడిపోతున్న వంతెనలు, కాజ్ వేల అభివృద్ధి అధికార కూటమి పాలకులకు, స్థానిక ఎమ్మెల్యేకు, అధికారులకు పట్టని అంశంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధ్వాన్న రహదారులపై న్యాయవాదులు, ప్రజా సంఘాలు కోర్టుకెక్కినను అధికారులు, కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే కె. ఎస్.ఎన్.ఎస్. రాజుకు చీమకుట్టినట్టు కూడా లేదని ప్రజా సంఘాలు, రహదారి అభివృద్ధి పోరాట సంఘాలు వారుఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో విజయరామ రాజుపేట వద్ద తాచేరు నదిపై వంతెన కూలగా ,... రెండు నిండు ప్రాణాలు బలి తీసుకొన్న అనంతరం నిర్మించిన కాజ్‌వే నెల రోజులు కూడా పూర్తికాకముందే నాసిరకం పనులు, కాంట్రాక్టర్, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం వెరసి మెంతా తుఫానుకు మరోమారు తెగిపడింది. వడ్డాది నుండి రోలుగుంట వరకు ప్రధాన రహదారిలో ఏర్పడ్డ గోతుల్లో తరచూ లారీలు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు వ్యాన్లు కూరుకుపోతూ, తరచూ ప్రమాదాలకు నిలయంగా తయారయ్యింది. గోవాడ - వెంకన్నపాలెం మధ్యలో మసీదు వద్ద బి ఎన్ రోడ్డులో భారీ గోతులు ఏర్పడిన కారణంగా తరచూవాహన ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. నాలుగేళ్ల క్రితం కూలిపోయిన వడ్డాది నర్సీపట్నం రహదారిలో పెద్దేరు నదిపై ప్రధాన వంతెన, రెండు ఏళ్ల క్రితం తాచేరు నదిపై విజయరామరాజు పేట వద్ద ప్రధాన వంతెన కూలిపోయినను .... ఎన్నికల ముందు కల్ల కబుర్లు చెప్పిన టిడిపి, బిజెపి, జనసేన ... కూటమి నాయకులు ఎన్నికల్లో గెలిచిన తర్వాత అధ్వాన్న రహదారుల పరిస్థితులు మరిచిపోయారు. గతంలో ప్రతిపక్షంలో ఉండే కూటమి నాయకులు ప్రధాన రహదారుల దుస్థితిపై దుమ్మెత్తి పోసేవారు. ఏఱడ్డు దాటాక .. తెప్ప తగలేసిన చందంగాలి కూటమి ప్రభుత్వం రహదారులు, అభివృద్ధి మరచిపోయిందని గ్రామస్తులు ప్రజా సంఘాలు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు తక్షణమే అద్వాన్న రహదారులు, కూలిన వంతెనలను పునర్నిర్మించకుంటే మరో ప్రజా పోరాటం తప్పదని కూటమి నేతలకు కార్మిక కర్షక నేత రెడ్డిపల్లి అప్పలరాజు, సంఘాలు సవాల్ విసిరారు.

రాష్ట్రానికి పెట్టుబడులు కాకుండా జగన్ రెడ్డి కుట్రలు

మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు

విశాలాంధ్ర-అనకాపల్లి: రాష్ట్రానికి పెట్టుబడుదారులు సమావేశాలు ప్రభుత్వం నిర్వహించినప్పుడు జగన్ రెడ్డి వైసీపీ శ్రేణులకు ఆందోళన చెయ్యమని రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా సైకో జగన్ రెడ్డికి ఆలోచన చేస్తున్నట్లుగా ఉందని మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. ఈనెల 14 ,15 తేదీల్లో సమ్మెట నిర్వహించడానికి అనేక దేశాల నుండి పెట్టుబడిదారులు రావడానికి సిద్ధమవుతున్న సమయంలో ఈ నెల 12వ తేదీన ఫీజు రీయింబర్స్మెంట్ పై వైసిపి విద్యార్థి విభాగానికి పిలుపునివ్వడం పెట్టుబడిదారులను బెదిరించడానికి నాగ జగదీష్ జగన్ రెడ్డి పై మండిపడ్డారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ 3000 కోట్లు బకాయిలు పద్దారని, బీటెక్ ఎంటెక్ చదువుకునే విద్యార్థులు పై చదువులకు వెళ్లలేని పరిస్థితి కల్పించారని, ఐదు సంవత్సరాలు కాలంలో 44 లక్షల ఉద్యోగాలు %శ్రీ%కల్పించానని, ఉత్తర కుమార్ ప్రగల్బాలు పలికారని తాను ప్రకటించిన జాబ్ క్యాలెండర్ లో 11406 పోస్టులకు ప్రకటన చేసి ఒక్క పోస్టును కూడా భర్తీ చేయలేని దద్దమ్మ తాను నమ్ముకున్న అబద్ధాలనే ప్రచారం చేస్తున్నారని, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దేశ దేశాలు తిరిగి పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహించి రాష్ట్రంలో పెట్టుబడులు సాధించి 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై సంధి పేలాపల చేస్తున్నారని, వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం కేసులో దోపిడీ చేసిన, నకిలీ మద్యం కేసులో సూత్రధారి పాత్రధారి జోగు రమేష్ ను సహజ వనరులను దోచుకున్న వారిని భూములు దోచుకున్న వారిని దొంగలను వెనకేసుకొస్తున్న జగన్ రెడ్డికి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో మరోసారి బుద్ధి చెప్పాలని ప్రజలకు నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ, ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు ,సాలాపు నాయుడు, విళ్ళా తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంతిమ సంస్కారానికి కూడా నీళ్లు కరువేనా?

ఉప్పరగూడెం శ్మశాన వాటికలో తాగునీటి బోరు దుస్థితి

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలంలోని పెదపూడి అగ్రహారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఉప్పరగూడెం గ్రామంపై అధికారులు నిర్లక్ష్యానికి గ్రామంలో ఉన్న స్మశాన వాటికలోని త్రాగునీటి బోరు దుస్థితి చూస్తే అధికారుల పనితనం ఇట్టే అర్థం అయిపోతుంది. బోరు చుట్టు పిచ్చి తుప్పలు పెరిగి ప్లాట్ఫారం పూర్తిగా శిథిలమై అసలు అక్కడ బోర్ ఉందా అనే విధంగా అక్కడ పరిస్థితిచూస్తే బోర్లు మెయింటినెన్స్ పనులు చేపడుతున్న సంబంధించిన అధికారులు నిర్లక్ష్య వైఖరి స్పష్టం అవుతుంది.ఈ త్రాగునీటి బోరు పెదపూడి వంగిడి వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉండటం వలన గతంలో చాలా ఉపయోగకరంగా ఉండేదని కానీ నేడు బోరు పూర్తిగా శిథిలమై పనికిరాని స్థితిలోకి ఉండడం వలన త్రాగునీటి కొరకు ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు ఈ సమస్యపై చెప్పిన పట్టించుకోకపోవడం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇకనైనా శ్మశాన వాటికలో ఉన్న త్రాగునీటి బోరును మరమ్మత్తులు చేయించి వాడుక లోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నేడు ఏటికొప్పాక శ్రీ బండిమాంబ జాతర

విశాలాంధ్ర-యలమంచిలి: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఏటికొప్పాక శ్రీ బండి మాంబ జాతర ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు స్థానిక ఉత్సవ కమిటీ చైర్మన్ రాజు తెలిపారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో వచ్చే మూడవ ఆదివారం రోజున అమ్మవారి జాతర నిర్వహించడం జరుగుతుందని, మొదటిఆదివారం నుండి అమ్మవారి ఉత్సవం ప్రారంభం అవుతుందన్నారు. అమ్మవారిని తెల్లవారుజాము నుండి వివిధ ప్రాంతాలునుండి వచ్చే భక్తులు దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేసారు. గ్రామం అంతా విద్యుత్ దీపాలుతో అలకరించారు. జాతరలో భాగంగా అమ్మవారి సారె ఊరేగింపు తోపాటు ప్రతిరోజూ ఘటాలుఊరేగింపు నిర్వహిస్తారు. జాతరలోభాగంగాఅమ్మవారి ఊరేగింపు నేలవేషాలుతో నిర్వహించటంతోపాటు సాయంత్రం ఆలయం వద్ద భారీ ఎత్తున బాణా సంచా వెలిగిస్తారు. గ్రామంలో వలుకూడలలు వద్ద సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. అమ్మవారికి మొక్కులు సమర్పించేందుకుగాను గతంలో ఇక్కడ పనిచేసిన ఉద్యోగులు తోపాటు గ్రామాంతరం వెళ్ళినవారంతా అమ్మ వారిని దర్శించుకునేందుకు రావటంవిశేషం. జాతర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణతోపాటు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యలమంచిలి పోలీసులు బందో బస్తు ఏర్పాట్లు చేసారు.

"మా ఊరి వెంకన్న" సినిమా సూపర్ హిట్ కావాలి

చిత్ర పోస్టర్ ఆవిష్కరించిన మళ్ల సురేంద్ర,బొడ్డేడ ప్రసాద్,కర్రి సాయికృష్ణ

విశాలాంధ్ర-మునగపాక: యజ్ఞశ్రీ పిక్చర్స్ నిర్మాణ సారథ్యంలో మునగపాక గ్రామానికి చెందిన కోరుకొండ గోపీకృష్ణ దర్శకత్వంలో, కోటేశ్వరరావు శర్మ నిర్మాణంలో చిత్రీకరించిన "మా ఊరి వెంకన్న" సినిమా అన్నివర్గాల ప్రేక్షకుల మన్ననలు పొంది మంచి సూపర్ హిట్ కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర,వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ కోరారు. ఈ నెల 14వ తేదీన మాఊరి వెంకన్న విడుదల కానున్న నేపథ్యంలో శనివారం మునగపాకలో నూతనంగా నిర్మిస్తున్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రీ రిలీజ్ కార్యక్రమంలో ముందుగా సినిమా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సినిమాను తీసి రిలీజ్ చేయడం అంతా సులువు కాదన్నారు. పెద్ద నిర్మాతలు సైతం భారీ బడ్జెట్తో నిర్మించిన చిత్రాలెన్నో రిలీజుకు నోచుకోని పరిస్థితులు ఉన్నాయని గుర్తుచేశారు. మన ప్రాంతా నికి చెందిన ఒక దర్శకుడు,ఒక నిర్మాత ఈ సినిమాను నిర్మించి స్థానిక కళాకారులకు అవకాశం కల్పించడం అభినందనీయ మన్నారు. ఈ సందర్భంగా కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఈ సినిమా విజయవంతంగా ప్రదర్శింపబడి దర్శక,నిర్మాతలకు,కళాకారులకు మంచి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరిలో ఆధ్యాత్మిక భావాలు ఉండాలని అన్నారు.ఆ భావనతోనే ఈ నెల 16వ తేదీన ఉదయం అనకాపల్లిలో మోర్నింగ్ షోకు తన సొంత నిధులతో 100 మందికి "మా ఊరి వెంకన్న" సినిమాను చూపించనున్నానని తెలిపారు.అనంతరం దర్శక నిర్మాతలను కర్రి సాయికృష్ణ,పెంటకోట విజయ్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పెంటకోట సోము సత్యనారాయణ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్,ఎంపీటీసీలు సూరిశెట్టి రాము,బోడకుర్తి గణేష్,గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు,టీడీపీ సీనియర్ నాయకులు దాడి ముసిలినాయుడు,కాళ్ల జగ్గారావు,మాజీ ఎంపీటీసీ సూరిశెట్టి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ లోని సాయి నగర్ కాలనీలో శుక్రవారం రాత్రి ఓ మహిళ ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది.పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సాయి నగర్ కాలనికి చెందిన పితాన స్వాతి (29) సంవత్సరాలు భర్త చిరంజీవి తో తరచూ గొడవలు పడుతూ ఉండేదని బంధువులు తెలిపారు. అయితే స్వాతి మ్యారేజ్, మేచ్యూర్ ఫంక్షన్ లకు బ్యూటిషన్ గా మేకప్ లు వేస్తూ ఉండేది. అలాగే భర్త మధురవాడలో ఓ గ్యాస్ ఏజెన్సీ లో పనిచేస్తున్నాడు.అయితే వీరిద్దరికీ గొడవలు వడడంతో గత కొన్నాళ్ళుగా వేర్వేరుగా ఉన్నట్లు బెందువులు తెలిపారు. అయితే శుక్రవారం భర్త చిరంజీవి, మృతురాలు స్వాతి ఇద్దరు వేర్వేరు గా రెండు గదుల్లో పడుకున్నారు. శనివారం ఉదయం భర్త తలుపు కొట్టి చేసారు, ఎంతకీ భార్య తలుపు తీయకపోవడంతో కిటికీ లో నుండి చూసి తలుపు విరగగొట్టి చేసే సరికి స్వాతి ఉరి వేసుకుని మృతి చెంది ఉండడంతో పోలీసులుకు సమాచారం ఇచ్చినట్లు బంధువులు తెలిపారు. దీంతో సంఘటన స్థలానికి స్థానిక సి. ఐ, జి. రామచంద్రరావు సిబ్బందితో చేరుకొని విచారణ చేసారు. మృతదేహన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు.మృతురాలు కు ఇద్దరు పిల్లలు, పెద్ద కుమారుడు వెంకట కార్తీక్ (13) సంవత్సరాలు ఏడో తరగతి చదువుతున్నాడు. రెండో కుమారుడు మోక్షిత్ (7) సంవత్సరాలు యూకేజీ చదువుతున్నాడు. మృతురాలు తల్లి యర్ర వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జి రామచంద్రరావు తెలిపారు.

మాడుగుల డిగ్రీ కళాశాలలో వందేమాతర గేయం 150 ఏళ్ల వేడుకలు

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతర గేయానికి 150 ఏళ్లు గడిచిన సందర్భంగా కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సివిఎస్ఎస్.శాస్త్రి స్వాతంత్ర్య సముపార్జనలో వందేమాతర గేయం యొక్క పాత్రను విద్యార్థులకు విశదీకరించారు. కళాశాల చరిత్ర ఉపన్యాసకులు ఎం.రాంకుమార్ వందేమాతర గేయం స్వాతంత్ర్య పోరాట యోధులకు ఒక స్ఫూర్తినిచ్చిందని స్వాతంత్ర్యానంతరం జాతీయ గేయంగా ప్రకటించబడిందని తెలిపారు. కళాశాల విద్యార్థులు అధ్యాపకులు వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉపన్యాసకులు బి రాజు, బి నారాయణ, డాక్టర్ వి అప్పలనాయుడు, కేపీ నాగేశ్వరరావు, బోధనేతర సిబ్బంది సులేమాన్ శ్రీనివాసు విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మత్స్యకారులపై కేసులు పెట్టడం దారుణం

మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపిల్లి

విశాలాంధ్ర-పాయకరావుపేట: నక్కపల్లి మండలం, రాజయ్యపేట గ్రామంలో బల్క్ డ్రగ్ పార్క్ కు వ్యతిరేకంగా శాంతియుతంగా ధర్నా చేస్తున్న మత్స్యకారులపై కేసులు పెట్టి, భయబ్రాంతులకు గురి చేసి ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు ఆరోపించారు. ఒక పక్క మత్స్యకారులకి అన్యాయం చేయమని చెప్పి, మత్స్యకారులకు మోసం చేస్తుందని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా, అధికారంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడుతూ ద్వంద వైఖరి చూపుతున్నారని విమర్శించారు. శాంతియుత ఉద్యమం చేస్తున్న మత్స్యకారులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ముఖ్య సలహాదారులు షరీఫ్ ను కలిసిన జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు బాబర్

విశాలాంధ్ర-కశింకోట: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య సలహాదారులు మాజీ శాసనమండలి చైర్మన్ ఎంఏ షరీఫ్ ను అనకాపల్లి జిల్లా మైనార్టీ సెల్ లో అధ్యక్షుడు ఎస్ కే రెహమాన్ (బాబర్) శనివారం కలిశారు. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం రాజం గ్రామంలో మసీదు ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయనను కలిసి పుష్పగుచ్చం ఇచ్చి సాలువాతో సత్కరించారు. రాష్ట్రంలో ముస్లింలకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇస్తోందన్నారు. ముస్లిం సోదరుల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు ప్రభుత్వం తీసుకు వస్తోందని వాటిని ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని అన్నారు. అనంతరం ముస్లిం సమాజ్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్, షేక్ ఇస్మాయిల్, షేక్ అన్వార్ వలి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఒక విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని కొరుప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఒక విద్యార్థి విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో 9వ తరగతి చదువుతున్న పి వైష్ణవి కబడ్డీ పోటీలకు ఎంపిక అవ్వగా రాష్ట్రస్థాయి టైక్వాండో 48 కేజీల విభాగంలో 10వ తరగతి చదువుతున్న వై.ఆకాష్ కుమార్ పల్నాడు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మూడోస్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయులు కప్పల ప్రసాద్ ,వ్యాయామ ఉపాధ్యాయుడు అమ్మోరియ్య తెలిపారు. ఈ ఎంపిక పట్ల ఉపాధ్యాయులు నానాజీ అప్పలరాజు ,రమేష్ ,విద్యా కమిటీ చైర్మన్ బత్తిన సత్యనారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులతో పాటు తోటి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పాయకరావుపేట: జాతీయ రహదారిపై మండలంలోని నామవరం గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు. మండలంలోని నామవరం గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్(33) మోటార్ సైకిల్ పై పాయకరావుపేట వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా నామవరం గ్రామం వద్ద ఉన్న పెట్రోల్ బంక్ లో నుండి లారీ జాతీయ రహదారి పైకి వస్తుండగా మోటార్ సైకిల్ వెళ్లి లారీని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో హుస్సేన్ తీవ్ర గాయాలు పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించి, కేసు నమోదు చేసి, లారీ డ్రైవర్ ని అరెస్ట్ చేసి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు.

టెన్త్ పరీక్ష కేంద్రాల పరిశీలన



విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని పదోతరగతి పరీక్ష కేంద్రాలను అసిస్టెంట్ కమీషనర్ (ప్రభుత్వ ఎగ్జామ్స్) ఏ.శ్రీధర్ రెడ్డి, ఎంఈఓ -1 లక్ష్మణ రావు, ఎంఈఓ-2 ఎం.జె. రవీంద్రబాబుశనివారం పరిశీలించారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయ రామరాజు ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమీషనర్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో డెస్కులు, విద్యుత్, నీటి సౌకర్యం, ఫ్యాన్లు, తాగునీరు, వసతి తదితర అంశాలపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.